# పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 316 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 20 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 316 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 20 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# పేదల ఆనందం చూసి నా జీవితం ధన్యమైంది

## ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను: విశాఖలో చంద్రబాబు ఎమోషనల్

- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా
- విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు






పెన్ పవర్ డెస్క్:విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు

- మిగతా 2లో



## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన.. సోమవారం నుంచే!

- పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్
- రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్సకు శ్రీకారం
- మహిళా సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు, మత్స్యకారులకు ఆధునిక పరికరాల పంపిణీ
- తాగునీటి పథకాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జి వంటి కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.పర్యటనలో భాగంగా

- మిగతా 2లో



## ఏపీ అమ్మాయిలు టీమిండియాలో ఆడాలి


- మంగళగిరిలో మహిళల ఏపీఎల్ ప్రారంభంపై మంత్రి లోకేశ్ హర్షం
- ఏపీ అమ్మాయిలు జాతీయ జట్టుకు ఆడాలన్నదే లక్ష్యమని వెల్లడి
- ట్రోఫీని ఆవిష్కరించిన నారా బ్రాహ్మణి, బ్రాండ్ అంబాసిడర్ మిథాలీ రాజ్
- వేదిక కల్పించిన ఏసీఏకు లోకేశ్ అభినందనలు
- ఏపీ నుంచి భవిష్యత్ ఛాంపియన్లు వస్తారని ఆశాభావం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెటర్లు జాతీయ జట్టులో స్థానం సంపాదించాలన్నదే తన ఆకాంక్ష అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళా క్రికెటర్ల కలల ను సాకారం చేసేందుకు తొలిసారిగా నిర్వహిస్తున్న మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్) ఒక బలమైన వేదిక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం సాయంత్రం మంగళగిరిలో డబ్ల్యూఏపీఎల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టోర్నమెంట్ ట్రోఫీని నారా బ్రహ్మణి, భారత మహిళా క్రికెట్ దిగ్గజం, టోర్నీ బ్రాండ్ అంబాసిడర్ మిథాలీరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ టోర్నీ ప్రారంభంపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తన

- మిగతా 2లో

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- వాయుగుండంగా బలపడి ఉత్తరాంధ్ర తీరం వైపు పయనం
- సోమవారం నుంచి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి వర్ష సూచన వెలువడింది. ఉత్తర అండమాన్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ

- మిగతా 2లో

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



పెన్ పవర్ డెస్క్:కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్

- మిగతా 2లో



## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

- మిగతా 2లో



## తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

### రెండు లక్షల మంది భక్తులతో పోటెత్తిన మాఢవీధులు

- శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో విశిష్టమైనది గరుడ సేవ
- గరుడ వాహనంపై భక్తులను కటాక్షించిన మలయప్ప స్వామి
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు
- గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల కొండ
- భక్తుల కోసం టీటీడీ భారీ ఏర్పాట్లు, నిరంతర పర్యవేక్షణ

పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన గరుడ వాహన సేవ శనివారం రాత్రి అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. గరుత్మంతునిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన శ్రీ మలయప్పస్వామి వారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ

- మిగతా 2లో



## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం

- తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం
- సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శ
- ప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిక

- మిగతా 2లో

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

- లోకేశ్ నివాసంలో ఇంటర్ బోర్డు పాలకవర్గం సమావేశం
- 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలని నిర్ణయం
- ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62కి పెంచాలని తీర్మానం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ

- మిగతా 2లో



## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

పెన్ పవర్ డెస్క్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధి తులకు సాయమందించి కేంద్ర మంత్రి బండి సంజయ్ మానవత్వం చాటుకున్నారు. రాజీవ్ రహదారిలో ఓ కారు సిద్దిపేట నుంచి గజ్వేల్ వైపు వెళ్తుండగా డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. భర్త డ్రైవింగ్ చేస్తుండగా.. భార్య ముందు సీట్లో, కుమార్తె వెనుక సీట్లో కూర్చున్నారు. ప్రమాద సమయంలో ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో దంపతులకు ప్రాణాపాయం తప్పింది. వెనుక సీట్లో ఉన్న కుమార్తె తల, ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి.

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### జగన్ నిర్ణయం మార్చుకున్నారా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజీపడుతున్నారా? తన నైజాన్ని పక్కన పెట్టి వచ్చే ఎన్నికల్లో విజయం కోసం నిర్ణయాలను మార్చుకోవాలని భావిస్తున్నారా? అంటే నిజమేనని అంటున్నారు. వైసీపీ నుంచి వీడిన నేతలను తిరిగి చేర్చుకునేందుకు జగన్ సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. వైసీపీ నుంచి వీడిన కొందరు కీలక నేతలను తిరిగి పార్టీలోకి చేర్చుకునేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత పలువురు సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత మారుతున్న సమీకరణాల నేపథ్యంలో, వీరిలో కొందరు నాయకులు తిరిగి పార్టీలోకి రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

**రీ-ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారా?**

పార్టీ వీడిన కొందరు కీలక స్థానిక నాయకులను, మాజీ మంత్రులను తిరిగి చేర్చుకోవడం ద్వారా క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపవచ్చని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషణలు చెబుతున్నాయి. గతంలో వైతిరేకించినప్పటికీ, మారుతున్న పరిస్థితుల్లో కొందరు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మళ్లీ జగన్ వైపు మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడంపై అధినేత ప్రత్యేక దృష్టి పెట్టారు. గతంలో భీమవరం నుంచి గెలిచిన గ్రంధి శ్రీనివాస్ లాంటి నేతల రీ-ఎంట్రీ గురించిన చర్చలు పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఇతర పార్టీలోకి వెళ్లిన నేతలు అక్కడ సంతృప్తికరంగా లేకపోవడం, తగిన ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఫ్యాన్ గూటికి చేరడంపై కొందరు ముఖ్య వైసీపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం అందుతుంది. అయితే ఇందులో ఎవరు వస్తారు? ఎవరిని తిరిగి పార్టీలోకి తీసుకోవాలి? అన్న విషయంపై జగన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం.

**పార్టీని బలోపేతం చేసే వ్యూహమే...**

ఇతర పార్టీల నుంచి లేదా సొంత గూటికి తిరిగి వచ్చే నేతల వల్ల పార్టీకి మైలేజీ పెరిగి, స్థానికంగా బలం చేకూరుతుందనుకుంటే ఖచ్చితంగా తలుపులు తెరిచే ఉంచాలనే సంకేతాలు పార్టీ అంతర్గత సమావేశాల్లో వ్యక్తమయ్యాయి. ఒకవైపు పార్టీ వీడుతున్న నేతలను ఆపుతూనే, మరోవైపు పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకునేందుకు, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేందుకు జగన్ తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అయితే, ఇప్పటివరకు ఈ నాయకుల రీ-ఎంట్రీలపై పార్టీ పరంగా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, కొందరు మాజీ నేతలు మాత్రం వైఎస్ జగన్‌తో టచ్‌లోకి వెళ్లినట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ క్లిష్ట సమయంలో వీడిన నేతలను తిరిగి చేర్చుకోవడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అలా చేర్చుకున్నందువల్ల పార్టీ పట్ల నిబద్ధత, అంకిత భావం కొరవడుతుందని, కష్టమైనా, నష్టమైనా నమ్ముకున్న వాళ్లకే అవకాశమివ్వాలన్న వాదన కూడా వినపడుతుంది. మరి జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. జగన్ అనివార్య పరిస్థితుల్లో రాజీ పడుతున్నట్లు స్పష్టమవుతోంది. మరి ఈ వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయో, స్థానిక ఎన్నికల్లో వైసీపీ ఏ విధంగా నిలదొక్కుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- మొదటి పేజి తరువాయి

సంస్థ వెల్లడించింది. ఇది రానున్న రోజుల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ కథనం ప్రకారం, ప్రస్తుతం అండమాన్‌లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం క్రమంగా బలపడనుంది. సోమవారం నాటికి ఇది వాయుగుండంగా, మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అనంతరం వాయవ్య దిశగా పయనించి, బుధవారం ఉదయానికి దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారనుంది. ఆదివారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై, పలుచోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

- మొదటి పేజి తరువాయి

లక్షలాది మంది భక్తులకు అభయమిచ్చారు. ఈ అపు రూప దృశ్యాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తుల "గోవిందా.. గోవిందా.." నామస్మరణలతో సప్తగిరులు మార్మోగాయి. శనివారం సాయంత్రం 6:30 గంటలకు వాహన మండపం నుంచి గరుడ వాహనంపై స్వామివారు బయటకు రాగానే, మాడ వీధుల్లోని గ్యాలరీలలో వేచి ఉన్న భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గజరాజులు ముందు నడుస్తుండగా, భజన బృందాలు, కోలాటాలు, జీయంగార్ల ఘోష్టి, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.

**భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు**

గరుడ సేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. మాడ వీధుల్లోని 1.90 లక్షల మంది సామర్థ్యం గల గ్యాలరీలు శుక్రవారం రాత్రికే భక్తులతో కిక్కిరిసిపోయాయి. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ శనివారం ఉదయం నుంచే పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, అల్పాహారం వంటివి నిరంతరాయంగా అందించింది. సుమారు 2000 మంది శ్రీవారి సేవకులు ఈ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు.

**టీటీడీ ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి స్వయంగా మాడ వీధుల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జేఈవోలు శరత్, గోపీనాథ్ శిలాతోరణం వద్ద క్యూలైన్లలోని భక్తులకు అందుతున్న అన్నప్రసాదం, నీటి సరఫరాను పరిశీలించారు. సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. సుమారు 600 మంది టీటీడీ ఉద్యోగులు తిరుమలలోని 8 కీలక ప్రాంతాల్లో సెక్టోరల్ అధికారులుగా విధులు నిర్వర్తించారు. వైష్ణవ సంప్రదాయంలో గరుడ సేవకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక అయిన గరుత్మంతునిపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ అద్భుతమైన కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అర్థాంగి వసుంధర దేవి కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.

# పేదల ఆనందం చూసి నా జీవితం ధన్యమైంది

- మొదటి పేజి తరువాయి

కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

**దశాబ్దాల నిరీక్షణకు తెర.. సర్వ హక్కులు మీవే!**

"కూడు, గూడు, గుడ్డ అనేది మా విధానం. 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలని సంకల్పిస్తే, అదే స్ఫూర్తితో మేము పనిచేస్తున్నాం" అని చంద్రబాబు గుర్తుచేశారు. దశాబ్దాలుగా సొంత కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లలో నివసిస్తున్నా, వాటిపై పూర్తి హక్కు లేదనే వేదనతో జీవిస్తున్న లక్షలాది మందికి ఈ పట్టాభిషేకం ద్వారా విముక్తి కల్పించామన్నారు. "నిన్నటి వరకు మీ ఇంటిపై మీకు హక్కు లేదు. కానీ ఈరోజు నుంచి మీ ఇంటి మీద సర్వ హక్కులు మీవే. ఇకపై అనుమానం లేదు, వివాదం లేదు, భయం లేదు. తిరుగులేని హక్కు మాత్రమే ఉంటుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖ నగర పరిధిలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, గోపాలపట్నం సహా 111 మండలాల్లోని 399 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 19.33 లక్షల చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, రూ. 8,874 కోట్ల రిజిస్ట్రేషన్ విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించామని తెలిపారు. "నిన్నటి వరకు అప్పు కావాలంటే గ్యారెంటీ లేని మీరు, ఈరోజు ఈ ప్రభుత్వం ఇచ్చిన పట్టాతో ఏ బ్యాంకులోనైనా స్వేచ్ఛగా రుణం పొందవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు.

**మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు**

ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!**

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

**విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!**

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు.

విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

**అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!**

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

- మొదటి పేజి తరువాయి

అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు.

20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐ+గాట్ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన.. సోమవారం నుంచే!

- మొదటి పేజి తరువాయి

సోమవారం, రూ. 9.59 కోట్లతో ఆధునీకీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కల్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునీకీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి-తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు. మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు.

ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కల్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

- మొదటి పేజి తరువాయి

మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

- మొదటి పేజి తరువాయి

అదే సమయంలో సిరిసిల్ల వైపు వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రమాదాన్ని గమనించి.. వెంటనే తన వాహనాన్ని నిలిపి భద్రతా సిబ్బందితో కలిసి కారు వద్దకు వెళ్లారు. కారులో చిక్కుకున్న బాధితులను బయటకు తీసేందుకు సహకరించారు. తీవ్రంగా గాయపడిన కుమార్తెతో పాటు ఆమె తల్లిదండ్రులను తన భద్రతా సిబ్బంది వాహనంలో వెంటనే ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర మంత్రి సూచించారు.

## ఏపీ అమ్మాయిలు టీమిండియాలో ఆడాలి


- మొదటి పేజి తరువాయి

సంతోషాన్ని పంచుకున్నారు. "మంగళగిరిలో తొలి మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉంది. యువ మహిళా క్రికెటర్లు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి డబ్ల్యూఏపీఎల్ బలమైన పునాది వేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న మిథాలీరాజ్‌కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారిణులకు డబ్ల్యూపీఎల్, ఆ తర్వాత టీమిండియాకు ఆడే మార్గాన్ని సుగమం చేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌ను లోకేశ్ అభినందించారు. టోర్నీలో పాల్గొంటున్న నాలుగు జట్లకు, ప్రతి క్రీడాకారిణికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి భవిష్యత్ ఛాంపియన్లు ఆవిర్భవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం

అధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోరల్లో చిక్కుకుని రైతాంగం అల్లాడిపోతుంటే... కూటమి నాయకులు మాత్రం పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు. గతంలో జగన్ అందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఈ ప్రజాగ్రహం నుంచి తప్పించుకునేందుకే కూటమి నాయకత్వం ప్రతిరోజూ కొత్త నాటకాలకు తెరలేపుతోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

# ఎంపీటీసీ సభ్యురాలు మహాలక్ష్మి దంపతులకు సత్కారం



పెన్ పవర్, ఉంగుటూరు, సెప్టెంబర్ 19

నారాయణపురం ఎంపీటీసీ సభ్యురాలిగా అరివెల్లి మహాలక్ష్మి తన పదవీకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వైకాపా పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనున్న నేపథ్యంలో వైకాపా ఆధ్వర్యంలో ఇటీవల ఆ పార్టీకి చెందిన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులను సత్కరించారు. ఇందులో భాగంగా నారాయణపురం ఎంపీటీసీ సభ్యురాలు అరివెల్లి మహాలక్ష్మి, ఆమె భర్తను దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, మండల పార్టీ కన్వీనర్ మరడ మంగారావు, వివిధ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పుష్కర సేవల్లో 14,488 మంది వాలంటీర్ల భాగస్వామ్యం



- భక్తుల భద్రత, పారిశుధ్యం, వైద్యం, అన్నదానం, సమాచార సేవలకు ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి.నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 19:**గోదావరి పుష్కరాలు --2027కు తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, విస్తృత సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువత, వాలంటీర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. పుష్కర సేవలపై జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ, జేసి, మున్సిపల్ కమిషనర్, ఏ ఎస్పీ ఇతర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 39 స్వచ్ఛంద సంస్థలు నమోదు కాగా, 14,488 మంది వాలంటీర్లను సేవల్లో భాగస్వాములను చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. 2015 పుష్కరాల్లో 30 సంస్థలకు చెందిన 5,368 మంది వాలంటీర్లు సేవలందించగా, ఈసారి మరింత విస్తృతంగా సేవలను వినియోగించుకోనున్నట్లు చెప్పారు. రాజమహేంద్రవరం డివిజన్‌లో 22 సంస్థలు నమోదు కాగా, 19 సంస్థల ద్వారా 11,625 మంది, కొవ్వూరు డివిజన్‌లో 17 సంస్థలు నమోదు కాగా, 11 సంస్థల ద్వారా 2,863 మంది వాలంటీర్లు సేవలందించనున్నట్లు తెలిపారు.

**ఐదు ప్రధాన విభాగాల్లో సేవలు.....**

వాలంటీర్ల సేవలను ప్రధానంగా ఘాట్ భద్రత, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, పారిశుధ్యం, వైద్య సహాయక సేవలు, అన్నదానం సమాచార సేవలు అనే ఐదు విభాగాల్లో వినియోగించనున్నారు. ఘాట్లు, జంక్షన్లు, దేవాలయాలు, క్యూ లైన్ల వద్ద పోలీసు శాఖకు సహకరించడంతో పాటు, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ఘాట్లు, అన్నదాన కేంద్రాల వద్ద పరిశుభ్రతను కాపాడేందుకు, పూజా సామగ్రి, ప్లాస్టిక్, వినియోగించిన ప్లేట్లను చెత్తబుట్టల్లో వేయించేలా భక్తులకు అవగాహన కల్పించనున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, ర్యాంపుల ద్వారా సహాయం చేయడం, డీహైడ్రేషన్‌కు గురైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడం, అవసరమైన వారిని వైద్య శిబిరాలకు తరలించడం వంటి సేవలను అందించనున్నారు.

అన్నదాన కార్యక్రమాలను సమన్వయం చేయడంతో పాటు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, పుష్కర ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్‌ల ద్వారా భక్తులకు మార్గదర్శకత్వం కల్పించనున్నారు. స్థానిక యువతతో పాటు వివిధ రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఇస్కాన్, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, వైద్య సంస్థలు, ఎన్ఆర్ఐ వాలంటీర్ల నుంచి నైపుణ్యం కలిగిన మానవ వనరుల వివరాలను సేకరించాలని కలెక్టర్ సూచించారు.

వాలంటీర్ల సామర్థ్యానికి అనుగుణంగా నిర్దిష్ట విధులు, ప్రాంతాలను కేటాయించి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేయనున్నట్లు తెలిపారు.

**ట్రాఫిక్, డ్రోన్ ఆపరేషన్లలో యువత సేవలు.......**

ఎస్పీ డి.నరసింహ కిశోర్ మాట్లాడుతూ ఏబీవీపీ, రెడ్‌క్రాస్‌తో పాటు ఇతర సంస్థలకు చెందిన యువత సేవలను వారి సామర్థ్యానికి అనుగుణంగా వినియోగించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ, డ్రోన్ ఆపరేషన్లతో పాటు యువత నైపుణ్యం అవసరమైన విభాగాల్లో సేవలను వినియోగించనున్నట్లు చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.ముందస్తు ప్రణాళికతో సేవలు ప్రతి స్వచ్ఛంద సంస్థ తమ వాలంటీర్ల పూర్తి జాబితాతో పాటు షిఫ్టుల వారీగా విధుల ప్రణాళికను పుష్కరం సెల్‌కు అందజేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రధాన స్నాన ఘాట్లు, అధిక రద్దీ ప్రాంతాల్లో వాలంటీర్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. వాలంటీర్లకు రవాణా, వసతి, ఆహారం వంటి అవసరాల వివరాలను ముందుగానే సేకరించి, భక్తులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం, ప్రథమ చికిత్స, జనసందోహ నియంత్రణ తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ రోజుకు సుమారు 25 వేల నుంచి 30 వేల మంది భక్తులకు ఉచిత అన్నదానం, చిన్న పిల్లలకు పాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భుజాలపై నీటి ట్యాంకులు ధరించిన సేవకుల ద్వారా భక్తులకు తాగునీరు అందించడంతో పాటు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో, మరో ప్రధాన కేంద్రంలో వైద్య, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కోటిలింగాల, పుష్కర్, సరస్వతి, మార్కండేయ, వీఐపీ, గోపాలపురం క్షేత్రం ఘాట్లతో పాటు పందిళ్లు, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య సేవలు, రైల్వే స్టేషన్, బస్ కాంప్లెక్స్‌లలో 'మే ఐ హెల్ప్ యూ' కౌంటర్లు, క్లోక్‌రూమ్ సేవలు, వృద్ధులకు వీల్‌చైర్లు, పిల్లల సంరక్షణ సేవలు అందించనున్నట్లు తెలిపారు. నదిలో స్నానాల సమయంలో భక్తుల భద్రత కోసం శిక్షణ పొందిన సాయి సేవాదళ్ బృందాలను సిద్ధంగా ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రాజస్థాన్ సేవా సమితి, జైన్ సేవా సమితి సంయుక్తంగా 500 మంది వాలంటీర్లతో రోజుకు 10 వేల మంది భక్తులకు ఉచిత భోజనం అందించేందుకు ముందుకు వచ్చాయి. రెడ్‌క్రాస్ 500 మంది యువ వాలంటీర్లతో రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిధిలోని బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో సేవలు అందించడంతో పాటు అస్వస్థులకు వైద్య సహాయం అందించనుందన్నారు. ఏబీవీపీ 500 మంది వాలంటీర్లతో రద్దీ నియంత్రణ, డ్రోన్ ఆపరేషన్లలో సహకరించనుంది. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిధిలో ఘాట్ల వద్ద 120 మంది వాలంటీర్లతో సేవలు అందించనుంది. జీవనది ఫౌండేషన్ 300 మంది వాలంటీర్లతో ఘాట్ల పారిశుధ్యం, ప్లాస్టిక్ రహిత ప్రచారంలో భాగస్వామ్యం కానుంది. అమ్మ భగవాన్ నిలయం, ఆంధ్రకేసరి యువజన సమితి, రైస్ మిల్స్ అసోసియేషన్, రాజమహేంద్రవరం జనహిత యువత, రోటరీ క్లబ్ తదితర సంస్థలు కూడా తమ సేవలను అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. అన్ని స్వచ్ఛంద సంస్థలు జిల్లా యంత్రాంగం, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణతో సేవలందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడంలో స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ డి.నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, అదనపు ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఆర్డీవోలు కె.ఆనందరావు, ఆర్.శివరాముడు, పీడీసీ మహేష్, టూరిజం ఆర్ఆర్ఎన్‌వీవీఎస్ మూర్తి, జిల్లా టూరిజం అధికారి వి.వెంకటాచలం, జిల్లా దేవాదాయ అధికారి ఈ.వి.సుబ్బారావు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి మహాలక్ష్మి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచే ఆర్ఆర్ఆర్ కేంద్రం





**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 19:**శనివారం ఉదయం ప్రకాశంనగర్ రౌండ్ పార్కు సమీపంలోని గాంధీపురం మునిసిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని సూచించారు. అవసరం లేని వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, ఉపయోగించిన వస్తువులను తిరిగి వినియోగించడం, పునర్వినియోగానికి అనువైన వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా చెత్త పరిమాణాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలు తమ వద్ద నిరుపయోగంగా ఉన్న పాత బట్టలు, పుస్తకాలు, స్టీల్ పాత్రలు, చెప్పులు, షూలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితరాలను సమీపంలోని ఆర్ఆర్ఆర్ కేంద్రాలకు అందించాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచే పర్యావరణహిత అలవాట్లను పెంపొందించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, ఆర్ఆర్ఆర్ కేంద్రం లక్ష్యం, వ్యర్థాల ఏర్పాటు, పునర్వినియోగం, రీసైక్లింగ్‌పై వారు వివరించిన అంశాలను అభినందించారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.... నగరంలో వ్యర్థాల తగ్గింపు, వస్తువుల పునర్వినియోగం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి పాఠశాలలోనూ ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పాత బట్టలు, పాదరక్షలు, పుస్తకాలు, ప్లాస్టిక్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ కేంద్రాల ద్వారా సేకరించి పునర్వినియోగం, రీసైక్లింగ్‌కు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పని భారం ఎక్కువ, జీతాలు తక్కువ !

**న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వీఆర్ఏల నిరవధిక సమ్మె**

**సీతానగరం, పెన్ పవర్, సెప్టెంబర్ :19:**రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు సీతానగరం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నిరవధిక సమ్మె చేపట్టారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పని భారం పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని. వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిరోజు రూ. 360 చొప్పున చెల్లిస్తోందని నెలకు సుమారు రూ. 10500 ఆదాయం మాత్రమే వస్తోందని తెలిపారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ వేతనాలను రూ. 6, వేల నుంచి రూ. 10,500 పెంచారని పేర్కొన్నారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు నిత్యవసర వస్తువుల ధరలు కుటుంబ ఖర్చులు భారీగా పెరిగిపోయాయని ప్రస్తుతం వస్తున్న వేతనం కుటుంబ పోషణకు సరిపోవడం లేదని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వానికి సంబంధించిన వివిధ పనులను నిర్వహిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వీఆర్ఏలు కీలకంగా పనిచేస్తున్నప్పటికీ తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాల్సి వస్తోందని పని భారం రోజురోజుకూ పెరుగుతున్న వేతనాల్లో మాత్రం తగిన మార్పు లేదని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని వీఆర్ఏలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు జరిపి సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమానికి వీఆర్ఏల మండల ప్రెసిడెంట్ సిద్దే మధుసూదన్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ కన్నెంరాజేంద్రప్రసాద్, డివిజనల్ సెక్రెటరీ మద్దాల దుర్గారావు, వీఆర్ఏ లు గొల్లి జ్యోతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరాలి





**మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి**

**గంగవరం పెన్ పవర్ సెప్టెంబర్ 19:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం పాత గంగవరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గంగవరం మండల స్థాయి సమావేశం, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు యెజ్జు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు పార్టీ బలోపేతానికి కీలకమని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి అభ్యర్థికి అండగా నిలవాలని కోరారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ధనలక్ష్మి సూచించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామస్థాయిలో జరుగుతున్న పరిణామాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె కోరారు.మండల పార్టీ అధ్యక్షుడు యెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు సిద్ధమవుతామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.సమావేశంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీలు రామతులసి రాంబాబు, గంగదేవి, కోఆప్షన్ సభ్యుడు కళ్లెం ప్రభాకర్, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు చింతపల్లి రఘునాథ్, సూరంపూడి ఏడుకొండలు, సంకుమల యేసు, మాజీ సర్పంచులు బల్లెం శివ, లక్ష్మి, రామలక్ష్మి, వెంకటేశ్వర్లు, మరిడమ్మ, బుల్లబ్బాయి, ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, మండల యువజన విభాగం అధ్యక్షుడు సతీష్, దిండి బాబి, మాగంటి చక్రి, కుమార్, అడ్డపల్లి బాబి, జడేరు శివ, రామకృష్ణ, పాయం వెంకటేశ్వరరావు, జగదీష్, గోపాల్, బాబ్జి, రాధాకృష్ణ, నిడమర్తి రమేష్, పరదా గిరి, కృష్ణకుమారి, సంజీవరెడ్డి, భూదేవి, దాసరి వెంకటేశ్వరరావు, మోహన్, పీర్ల నాగేశ్వరరావు, నూకరాజు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కుక్కల నియంత్రణకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్‌ను విస్తృతం చేయాలి



ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఏబీసీ సెంటర్ పరిశీలన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**నగరంలో వీధి కుక్కల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. క్వారీ ఏరియాలోని ఏబీసీ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం అధికారులు, సిబ్బంది, జంతు ప్రేమికులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీసీ సెంటర్లో వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు నిర్వహించడం, స్టెరిలైజేషన్ అనంతరం వాటి సంరక్షణ, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించి తిరిగి ఆయా ప్రాంతాల్లో వదిలేసే ప్రక్రియపై ఎమ్మెల్యే వాసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న మౌలిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది, రోజువారీ శస్త్రచికిత్సల సంఖ్య తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నగరంలో సుమారు 25,865 వీధి కుక్కలను గుర్తించగా, ఇప్పటివరకు 15,126 కుక్కలకు స్టెరిలైజేషన్‌తో పాటు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ చేసినట్లు అధికారులు ఎమ్మెల్యే వాసుకు వివరించారు. ఏబీసీ కోసం ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి, శస్త్రచికిత్సలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో ఆధునిక పరికరాలు ఏబీసీ కేంద్రంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. వీధి కుక్కలకు ఆహారం అందించే సమయంలో జంతు ప్రేమికులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కుక్కలపై హింసకు పాల్పడకుండా వాటి సమస్యలు, అనారోగ్యం లేదా దూకుడుగా ప్రవర్తించే పరిస్థితులపై నగరపాలక సంస్థకు సమాచారం అందించాలని సూచించారు. జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే వీధి కుక్కల నియంత్రణతో పాటు వాటి సంక్షేమాన్ని సమర్థవంతంగా నిర్వహించ వచ్చని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## పర్యావరణ సమతుల్యతలో పాములు కీలక పాత్ర




ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 19:** పాములు పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని, వాటిని చంపకుండా మానవులు --పాముల మధ్య సురక్షిత సహజీవనాన్ని ప్రోత్సహించా లని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు తెలిపారు. రాజు అధ్యక్షతన అంతర్జాతీయ పాముకాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాముకాటు నివారణ, సకాలంలో వైద్యసేవలు, యాంటీ స్నేక్ వీనం వినియోగం, పర్యావరణ పరిరక్షణపై డా. ఎం.ఎస్. రాజు మాట్లాడారు. పాముకాటును నివారిద్దాం -- పాములను కాదు” అనే సందేశాన్ని ప్రజలు ఆచరించాలని పిలుపు నిచ్చారు. పాముకాటు సంభవించినప్పుడు ఆలస్యం చేయకుండా బాధితుడిని సమీపంలోని వైద్యస దుపాయం ఉన్న ఆసుపత్రికి తరలించి, యాంటీ స్నేక్ వెనం చికిత్స అందించాలని సూచించారు. అత్యవసర రవాణా సదుపాయంగా 108 అంబులెన్స్ సేవలు పాముకాటు బాధితులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఫోరెన్సిక్ విభాగాధిపతి డా. రమేష్ మాట్లాడుతూ అన్ని పాముకాట్లు ఒకే స్థాయిలో ప్రమాదకరం కావని, అయితే ప్రతి పాముకాటును వైద్యపరమైన అత్యవసర పరిస్థితిగా పరిగణించి తక్షణ వైద్య పరీక్షలు చేయించు కోవాలని తెలిపారు. పాముకాటు బాధితుడిని ప్రశాంతంగా ఉంచి, కదలికలను తగ్గించి, కాటు వేసిన అవయవాన్ని స్థిరంగా ఉంచాలని సూచించారు. గాయం కోయడం, విషాన్ని నోటితో పీల్చడం, బిగుతైన తాళ్లు కట్టడం వంటి శాస్త్రీయ ఆధారాలు లేని పద్ధతులను అనుసరించవద్దని హెచ్చరించారు. పాముకాట్ల నివారణలో పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని, ఇళ్ల చుట్టూ పొదలు, చెత్తాచెదారం లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాముకాటు మరణాలు, కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయ పథకాలు వివరించారు. మార్గదర్శకాల ప్రకారం నివేదికలు, పత్రాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వ సహాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫార్మకాలజీ విభాగం అధ్యాపకులు డా. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ . నాటువైద్యాలు, మంత్రతంత్రాలు, శాస్త్రీయ ఆధారాలు లేని చికిత్సా వల్ల విలువైన సమయం వృథా అవుతుందని, వీటిని ఆశ్రయించకుండా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందాలని హితవు పలికారు. ఏ ఎస్ వి చికిత్సను వైద్యుల అందిస్తారని వివరించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు సమన్వయాధికారి డా. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, రాత్రివేళల్లో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టార్చ్‌లైట్, కర్రను ఉపయోగించాలని సూచించారు. చీకటి ప్రదేశాల్లో పాములు ఉండే ప్రదేశాల్లో జాగ్రత్తగా ఉండడం, పాదరక్షలు ధరించడం వంటి ముందు జాగ్రత్త చర్యల తో పాముకాటు ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డా. కె.వి. శివప్రసాద్ మాట్లాడుతూ పాముకాటు ప్రజారోగ్య పరంగా ప్రాధాన్యత కలిగిన సమస్య అని పేర్కొన్నారు. పాముविషం కారణంగా మూత్రపిండాల వైఫల్యం, రక్తస్రావం, శ్వాసకోశ కండరాల పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశం ఉందన్నారు. సత్వర వైద్యం, పునరావాస సహాయం అవసరమని తెలిపారు. పాముకాటును వన్ హెల్త్ దృక్పథంలో మానవులు, జంతువులు, పర్యావరణ ఆరోగ్యానికి సంబంధించిన అంశంగా చూడాలని సూచించారు.

సామాజిక శాస్త్రోపన్యాసకులు టి.పి. శాస్త్రి మాట్లాడుతూ పాములు రైతులకు, పర్యావరణానికి మిత్రులని పేర్కొన్నారు. వాటిని అనవసరంగా చంపకుండా వాటి ఆవాసాలకు దూరంగా సురక్షితంగా ఉండాలని సూచించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు పొడవైన ప్యాంట్లు, దుస్తులు, రక్షణ కలిగించే బూట్లు ధరించాలని, రాత్రివేళల్లో టార్చ్‌లైట్ వినియోగించాలని సూచించారు. పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. మోహన్ చంద్రన్ మాట్లాడుతూ పిల్లల్లో పాముకాటు విషప్రభావం తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని తెలిపారు. పాము పట్టుకోవడానికి, గుర్తించడానికి ప్రయత్నించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

పాముకాటు నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పాములు కనిపించినప్పుడు వాటిని చంపకుండా శిక్షణ పొందిన సిబ్బంది సహాయంతో సురక్షితంగా తరలించే విధానాలను అనుసరించాలని , ఫారెస్ట్ సిబ్బందికి లేదా స్నేక్ క్యాచ్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని పిలుపునిచ్చారు. పాముకాటు బాధితుల ప్రాణాలను కాపాడటంలో ప్రజల అవగాహన, సకాలంలో రవాణా, శాస్త్రీయ ప్రథమ చికిత్స, ఆసుపత్రి ఆధారిత చికిత్స లు వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, ప్రభుత్వ వైద్య కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి ప్రమాదవశాత్తు బాలుడు మృతి...



**అడ్డతీగల పెన్ పవర్, సెప్టెంబర్ 19;** అడ్డతీగల మండలం పింజరకొండ గ్రామ సమీపంలో బలిజ. వరుణ్ తేజ రెడ్డి 11 అనే బాలుడు డి. భీమవరం ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి తాను చదువుకున్న స్కూల్లో ఉపాధ్యాయులకు తెలియకుండా సుమారు నాలుగు రోజుల క్రితం వచ్చినట్లు సమాచారం. అయితే ఈ బాలుడు పింజరకొండ గ్రామంలో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ వెనుక భాగము నుండి ట్రాక్టర్ ఎక్కడానికి ప్రయత్నించగా ప్రమాదవశాత్తు కిందపడి మరణించినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై అడ్డతీగల ఎస్సై బి. వినోద్ ను వివరణ కోరగా జరిగిన సంఘటనపై విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## హక్కులను పొందడంలో బాధ్యతలను మరవొద్దు..







గిరిజనులకు జిల్లా జడ్జి సూచన..

**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబరు 19:** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు తమ హక్కులను తెలుసుకుని, వాటిని పొందేందుకు కృషి చేయాలని, అదే సమయంలో తమ బాధ్యతలను మరచి జీవితాలను నాశనం చేసుకోవద్దని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కమ్ ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించాలనే ఉద్దేశంతో డీ ఎల్ఎస్ఏ, ఎంఎల్ఎస్ఏలు పనిచేస్తున్నాయని తెలిపారు.

అడ్డతీగల సాయి సన్నిధి ఫంక్షన్‌హాల్‌లో శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన మాడ్యూల్ న్యాయ అవగాహన శిబిరంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, మానవ--వన్యప్రాణి సంఘర్షణ బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం, విద్యా అవకాశాలు, శిక్ష--2026 పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గిరిజనులు తమ హక్కులపై అవగాహన పెంచుకోవడంతో పాటు, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జడ్జి సూచించారు. ఆర్థిక పరిస్థితులు న్యాయం పొందేందుకు అడ్డంకిగా మారకూడదని, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (ఎఫ్ఏసీ) ఎస్. ప్రశాంత్ కుమార్, పోలవరం జిల్లా ఓఎస్డీ ఎం. జవాలి అల్ఫోన్స్ ఐపీఎస్, రంపచోడవరం జె ఎఫ్ సి ఎం మురళి, గంగాధర్ రావు, రంపచోడవరం డిఎస్పి అష్రఫ్ అలీ, సబ్ డి ఎఫ్ ఓ జె.వి సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. గజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ముద్రగడ గిరిబాబుని కలిసిన తాళ్ళపూడి మండల అభిమానులు

కిర్లంపూడిలోని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో మర్యాదపూర్వక భేటీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**మాజీ మంత్రి, ప్రముఖ రాజకీయ నాయకుడు, దివంగత నేత ముద్రగడ పద్మనాభం నివాసానికి తాళ్ళపూడి మండలానికి చెందిన ముద్రగడ అభిమానులు విచ్చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి, ముద్రగడ పద్మనాభం తనయుడు ముద్రగడ గిరిబాబును అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ కార్యకలాపాలపై పరస్పరం చర్చించినట్లు తెలిపారు. ముద్రగడ పద్మనాభం అభిమానులతో గిరిబాబు ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కార్యకలాపాలను కొనసాగించడంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు, కురసాల సతీష్, తిరుమలశెట్టి అన్నవరం, నున్న కృష్ణ తాళ్ళపూడి మండలానికి చెందిన పలువురు ముద్రగడ అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**ప్రకాశంనగర్ రౌండ్ పార్కు వద్ద ఉన్న సుంకర భాస్కరరావు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ సెంటర్‌ను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిం చాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ ఆర్ ఆర్ అంటే రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్ అని, అవసరం లేని వినియోగాన్ని తగ్గించడం , ఉపయోగించిన వస్తువులను తిరిగి వినియోగించడం , పునర్వినియోగానికి అనువైన వ్యర్థాలను రీసైకిల్ చేయడం అని వివరించారు. ఈ మూడు విధానాలను రోజువారీ జీవితంలో పాటించడం చెత్త పరిమాణాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చున్నారు. అనంతరం ఎమ్మెల్యే వాసు, కలెక్టర్ కీర్తి చేకూరి, కమిషనర్ రాహుల్ మీనా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆర్ ఆర్ ఆర్ విధానం గురించి వారికి ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను ఎలా వేరు చేయాలి, పునర్వినియోగం ద్వారా కలిగే ప్రయోజనాలు ఏమిటి, రీసైక్లింగ్ ఎందుకు అవసరం వంటి అంశాలపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థులు ఆర్ ఆర్ ఆర్ విధానంపై తమకు ఉన్న అవగాహనను వివరించారు. పాఠశాల స్థాయిలోనే పర్యావరణ హితమైన అలవాట్లను పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్ర, ఆరోగ్యకర వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ పరిసరాలతోనే స్వర్ణ ఆంధ్ర సాధ్యం

ప్రభుత్వ వైద్య కళాశాల లో స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19, 2026:**స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం ప్రత్యేక పరిశు భ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. ఎస్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర, పరిపాలన, పారిశుధ్య , భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. యం. ఎస్.. రాజు మాట్లాడుతూ, “పర్యావరణాన్ని రక్షించడం మానవజాతి భవిష్యత్తును రక్షించడమే” అని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కేవలం పారిశుధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదన్నారు. స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించగలమని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రిన్సిపాల్ కొనియాడారు. సమన్వయాధికారి శివాని మాట్లాడుతూ, “ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం” అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు, మొక్కలకు నీరు పోసారు. ఈ కార్యక్రమంలో సామాజిక శాస్త్రోపన్యాసకులు శ్రీనివాస మూర్తి శివ ప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. వి. శివప్రసాద్, ప్రొఫెసర్ లు డా. శ్రీనివాస్ నాయక్, డా. రమేష్, డా. అపర్ణ, విభాగాల అధిపతులు, బోధన , బోధనేతర , పారిశుధ్య , సెక్యూరిటీ సిబ్బంది స్థానిక ప్రియదర్శిని నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండల ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల..



**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 19;**అడ్డతీగల మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు--2026కు సంబంధించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రచురించారు. ఎంపీడీవో ఏవీవీ కుమార్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, వాటికి 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించే ముందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది జాబితాను ప్రకటించారు. అడ్డతీగల మండలంలో మొత్తం 30,799 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో ఏవీవీ కుమార్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# చేబ్రోలు అండర్‌పాస్ మూసివేత..
# గంటల తరబడి గేటు ముందు నిరీక్షణ

* ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా రాకపోకలు నిలిపివేతపై ప్రజల ఆగ్రహం



**పెన్ పవర్, ఉంగుటూరు, సెప్టెంబర్ 19:** చేబ్రోలు రైల్వే అండర్‌పాస్‌ను అధికారులు శుక్రవారం నుంచి మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అండర్‌పాస్‌కు గేట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేయడంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే గేటు మూసివేసిన అనంతరం నాలుగైదు రైళ్లు వెళ్లే వరకు గేటు తెరవకపోవడంతో జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయి. గేటుకు అవతలి వైపున కూడా కిలోమీటరు మేర వాహనాలు బారులు తీరుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో ద్విచక్రవాహనదారులు, రైతులు, పశువులతో వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అండర్‌పాస్‌లో రాకపోకలను నిలిపివేయడం వల్ల ప్రజలు మరిన్ని ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తూరి కృష్ణంరాజు అన్నారు. చేబ్రోలు రైల్వే గేటు మీదుగా నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఎంతో కీలకమైన ఈ మార్గాన్ని పునరుద్ధరించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చిన్నారుల సందడితో గ్రీన్ కలర్ డే వేడుకలు





**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** ధర్మవరంలోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రీ-ప్రైమరీ విభాగం విద్యార్థులకు గ్రీన్ కలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో రంగుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై ఆసక్తిని కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపాల్ పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ విభాగానికి చెందిన చిన్నారులు పచ్చని రంగు దుస్తులు ధరించి ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం పచ్చని బెలూన్లు, ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయలతో కళకళలాడింది. గ్రీన్ కలర్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కూరగాయలు, ఆకుకూరల ప్రదర్శన చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంది. పచ్చని రంగులో లభించే ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఉపాధ్యాయులు చిన్నారులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అలాగే పచ్చని ప్రకృతి ప్రాధాన్యత, చెట్లు, మొక్కలను సంరక్షించాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. వివిధ రకాల పచ్చని వస్తువులను గుర్తించడం, వాటి గురించి తెలుసుకోవడం ద్వారా చిన్నారుల్లో పరిశీలనా శక్తి, సృజనాత్మకత, రంగుల పట్ల అవగాహన మరింత పెంపొందింది. ఆటపాటలు, ప్రదర్శనలతో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ చిన్నారులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రకృతి, ఆరోగ్యం, పర్యావరణంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో అభ్యసన పట్ల ఆసక్తిని పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సేకరణ అవినీతిపై సీఎం కి ఫిర్యాదు- ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 19;** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ భూ సేకరణలో జరిగిన అవినీతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు చేయనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు తెలిపారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు హక్కులు కలిగిన భూములమ్ముకోవడానికి అభ్యంతరం లేదని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం గతం కంటే 10 శాతం పెరిగిన భూ కొనుగోలు ధరలు కల్పించడం జరిగిందని అన్నారు. ఎల్ టి ఆర్ భూములు, నకిలీ పట్టాలను జడ్జిమెంట్లతో కొన్న భూములపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ భూములలో భూసేకరణ అధికారులు ఎస్ డిసి జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం అవినీతికి పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. భూసేకరణలో మిగులు భూమి రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని, ఆ భూములను గిరిజనులే సాగు చేసుకోవాలని అన్నారు. దీనిలో రెవెన్యూ చేతి వాటం సహించని అని అన్నారు. భూ సేకరణలో మధ్యవర్తులు తన పేరు చెప్పి అక్రమవసులకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. భూసేకరణలో 1/70, పీసా చట్టాలను ఉల్లంఘిస్తే ఊరుకోనిని అన్నారు. భూ సేకరణలో గిరిజన సాగు భూములు కొనవద్దు అని అన్నారు. పోలవరం ఏజెన్సీ రైతాంగం గిరిజన మౌలిక సమస్యలు పరిష్కారం పై ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై చిత్త శుద్ధితో ఉన్నట్లు తెలిపారు.

# రాజ్యాంగ విలువలను ఆచరించడమే నిజమైన బాధ్యత: జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా..






**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** లయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పోలవరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రాజ్యాంగ విలువలపై పనిచేస్తున్న ఆదివాసీ కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను ఇతరులకు వివరించడం మాత్రమే కాకుండా, వాటిని తమ జీవితాల్లో ఆచరించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న, సమస్యలను కార్యకర్తలు తన దృష్టికి తీసుకువస్తే, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, అడ్డతీగల జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. మురళీ గంగాధరరావు పాల్గొన్నారు. డాక్టర్ పల్లా త్రినాధరావు సంధానకర్తగా వ్యవహరించగా, లయ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సిద్ధార్థ్ డిసోజా పాల్గొన్నారు. మూడు జిల్లాల నుంచి రాజ్యాంగ విలువలపై పనిచేస్తున్న మొత్తం 48 మంది ఆదివాసీ కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## పాతకోట పంచాయతీలో వి బి జి రామ్ జి పనులు తనిఖీ చేసిన ఎంపీడీవో



**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, సెప్టెంబర్ 19** : గుర్తేడు మండలం పాతకోట పంచాయతీ లో జరుగుతున్న వి బి జి రాంజీ పనులను ఎంపీడీవో కే. బాపన్న దొర శుక్రవారం తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. పాతకోట పంచాయితీలో ఉన్న కొత్తపాకలు గంధమూరు పులిమెట్ల గ్రామాలలో జరుగుతున్న వి బి జి రాంజీ పనులను శుక్రవారం ఉదయం తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీలతో మాట్లాడటం జరిగిందని తెలిపారు.

## బేడా బుడగ జంగాలకు ఎస్ సి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి



* రాజ్యాంగ విరుద్ధంగా సాంఘిక సంక్షేమ, రెవెన్యూ శాఖలు వైఖరి
* ఆల్ ఇండియా బేడా బుడగ జంగాల (ఎస్ సి జాబితా 9)
* సంక్షేమ సంఘం అధ్యక్షుడు వనం నాగేశ్వరావు

**రాజమహేంద్రవరం పెన్ పవర్ సెప్టెంబర్ 19:** బ్రిటిష్ కాలం ముందు నుంచి, స్వాతంత్ర అనంతరం రాజ్యాంగపరంగా ఎస్సీ జాబితాలో కొనసాగుతున్న బేడ బుడగ జంగాలకు ప్రభుత్వం ఎస్సీ కుల ధ్రువీకరణ మంజూరు చేయాలనిఆల్ ఇండియా బేడా బుడగ జంగాల (ఎస్ సి జాబితా 9)సంక్షేమ సంఘం అధ్యక్షుడు వనం నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలోనే కొనసాగించారని గుర్తు చేశారు. విభజన ఆంధ్రప్రదేశ్లో 2023 వరకు వరకు ఎస్సీ జాబితాలోనే ఉన్నామన్నారు. ఆ తర్వాత రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ, రాష్ట్ర రెవిన్యూ శాఖలో కార్యదర్శుల స్థాయిలో ఉన్నత అధికారులు తమ సామాజిక వర్గానికి ఎస్సీ జాబితాలో చోటు లేకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గత మూడు ఏళ్లుగా ఈ సమస్యను అప్పటి మాజీ ముఖ్యమంత్రి జగన్ , గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాష్ట్రంలో తమ సామాజిక వర్గాల పరిశీలించేందుకు జేసి శర్మ కమిషన్ వేశారని , తమ సమస్య వాస్తవమేనని ఎస్సీ జాబితాలో చేర్చాలని కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు. అయితే ముఖ్యమంత్రి ఆదేశాలను పట్టించుకోకుండా రాష్ట్రస్థాయి సాంఘిక సంక్షేమ, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు తమ సామాజిక వర్గాన్ని ఈ బీసీ జాబితా లో చేర్చేలా కుట్ర చేస్తున్నారని తప్పుడు జీవోలు ఇస్తున్నారని ఆరోపించారు. దాంతో మండల, గ్రామస్థాయిలో తమ పిల్లలకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడం లేదని వాపోయారు. ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దాలని తమ సామాజిక వర్గానికి ఎస్సీ జాబితాలో సర్టిఫికెట్లు ఇచ్చేలాగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. తమకు రాజ్యాంగబద్ధంగా, న్యాయపరంగా కల్పించిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ ఉన్నత అధికారుల తీరును వ్యతిరేకిస్తూ తమ సామాజిక వర్గాలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ యాదవ్ మాట్లాడుతూ, బ్రిటిష్ కాలం నుంచి సంచార జాతుల లో భాగమైన బేడ బుడగ జంగాలు ఎస్సీ జాబితాలోనే కొనసాగుతు న్నారన్నారు. ప్రధాని మోడీ దేశంలో బాగా వెనుకబడిన కులాల జాబితా గణన చేపట్టారని ఆంధ్రప్రదేశ్లోని ఈ కులాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వీరికి న్యాయం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకుడు వెంకట నాయుడు మాట్లాడుతూ, కోరుకొండలో వీరి జనాభా ఎస్సీ జాబితాలోనే ఉందని, ఎన్నికల రిజర్వేషన్ కొరకు కొందరు రాజకీయ నేతలు వీరిని బీసీ జాబితా పెడుతున్నారని ప్రభుత్వం వీరి సమస్యను పరిష్కరించాలని కోరారు

# భారీగా గణేష్ నిమజ్జనం ఊరేగింపు





ఆకట్టుకున్న మహిళల కోలాటం

**వై రామవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19** : మండలంలో పలు గ్రామాల నుండి శనివారం గణేష్ నిమజ్జనం కు సంబంధించి భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు. మండలంలో దేవరమడుగుల, చవిటి దిబ్బలు, గొడుగు రాయి, యార్లగడ్డ గ్రామాల నుండి వినాయక విగ్రహాలు వాహనాలలో భారీగా ఊరేగింపుగా నిమజ్జనం కోసం తరలి వెళ్లాయి. ఈ ఊరేగింపులో డీజేలతో కుర్ర కారు జోష్ గా డాన్సులు వేశారు. వై. రామవరం సెంటర్లో యార్లగడ్డ గ్రామము నుండి విచ్చేసిన మహిళలు లయబద్ధంగా కోలాటం ఆట అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం భారీ ఊరేగింపుతో పెద్దేరులో శనివారం సాయంత్రం పోలీసుల సమక్షంలో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

## అడ్డతీగల ఆశ్రమ పాఠశాల ఎఫ్‌ఏసీ హెచ్‌ఎం సస్పెన్షన్..

బాలిక ఘటనపై విచారణ పూర్తయ్యే వరకు చర్యలు...

**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 19;** అడ్డతీగలలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల (బాలికలు)లో 9వ తరగతి విద్యార్థినికి సంబంధించిన ఘటనపై తదుపరి విచారణ పూర్తయ్యే వరకు పాఠశాల ఎస్ఏ (ఎస్ఎస్), ఎఫ్ఏసీ హెచ్ఎంగా పనిచేస్తున్న లక్ష్మీ నరసయ్యమ్మను సస్పెన్షన్‌లో ఉంచుతూ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎం. రుక్మాంగదయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. విద్యార్థినికి సంబంధించిన ఫిర్యాదులపై ఐసీడీఎస్ అధికారులు విచారణ కొనసాగిస్తుండగా, అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నం. 30/2026, తేదీ 11-09-2026 నమోదు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిష్పక్షపాత విచారణకు ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు, తదుపరి విచారణ పూర్తయ్యే వరకు ఎఫ్ఏసీ హెచ్ఎంను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో హెడ్‌మాస్టర్ బాధ్యతలను అదే పాఠశాలలో పనిచేస్తున్న పి. రూపావతి, ఎస్ఏ (పీఎస్)కు ఎఫ్ఏసీ హెచ్. ఎంగా బాధ్యతలు అప్పగించారు. పాఠశాల పరిపాలన సక్రమంగా కొనసాగేలా పూర్తి బాధ్యతలు నిర్వహించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించరు. సస్పెన్షన్ ఉత్తర్వులు పోలీసుల దర్యాప్తు, శాఖాపరమైన విచారణ ఫలితాలకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా జారీ చేసిన పరిపాలనా చర్యగా పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను సంబంధిత అధికారి తప్పు చేసినట్లు నిర్ధారించే నిర్ణయంగా పరిగణించరాదని, దర్యాప్తు, శాఖాపరమైన విచారణ ఫలితాల ఆధారంగా వర్తించే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని, నిబంధనల ప్రకారం జీవనాధార భత్యం చెల్లిస్తామని పేర్కొన్నారు. అడ్డతీగల ఏటీడబ్ల్యూఓ ఉత్తర్వుల మేరకు అవసరమైన చర్యలు తీసుకుని అమలు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## గోకవరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొంగరపు రాజు



**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 19:-** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొం గారపు రాజు (టీవీ 5) ప్రధాన కార్యదర్శిగా కర్రీ శివరామకృష్ణ (పెన్ పోరాటం ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గావై.వి. సత్యనారాయణ( ఎచ్ ఎమ్ టీ వి ),మద్దాల రాంబాబు,( వెలుగు )కోశాధికారిగా బత్తుల వీరభద్రరావు,అనే టింకు ( మహా టీవీ ) సహాయ కార్యదర్శులుగా పెరవల్లి శ్యామలరావు ( ఉన్న మాట) గుల్లంపూడి ఆనంద్ (సి వి ఆర్ టీవీ)ఎన్నికయ్యారు. డైరెక్టర్లు గా కింతాడ సిద్ధు రాజు ( రత్న భూమి ), జాజుల సత్తిబాబు (10 టీవీ )పిఆర్వోలుగా కంచుమర్తి రాజశేఖర్ ( చైతన్యం పత్రిక ), ఇజ్జిన విజయ కిరణ్ కుమార్ ( జ్యోతి ) ఎన్నికయ్యారు. కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ గని ( యాక్ట్ టీవీ ), లీగల్ అడ్వైజర్గా కోన శ్రీనివాసు (సాక్షి పత్రిక )ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొంగరపు రాజు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో ప్రజలపక్షాన నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేశానని తెలిపారు. తనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సభ్యుల సమస్యలను స్థానిక జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సభ్యుల సంక్షేమంతో పాటు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవఅధ్యక్షులు నూతన కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యం






- బాల్య వివాహాలు, బాలల బడి మానివేతను అరికట్టాలి
- సీడీపీవో వి. సుచరిత ఆదిలక్ష్మి

**గంగవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 19:** తల్లీబిడ్డల ఆరోగ్యం, పిల్లల పోషకాహారంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీవో వి. సుచరిత ఆదిలక్ష్మి సూచించారు. గంగవరం మండలం కరకపాడు గ్రామంలో శనివారం ఆమె ఆధ్వర్యంలో పోషణ్ మా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పోషకాహారం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న అదనపు పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఎత్తు, బరువును క్రమం తప్పకుండా పరిశీలిస్తూ పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను మెరుగైన వైద్య సేవలు, పోషకాహారం అందించేందుకు రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని పోషక పునరావాస కేంద్రానికి పంపించాలని సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. గ్రామంలో ఏ ఒక్క బాలుడు, బాలిక చదువుకు దూరం కాకుండా చూడాలని, పాఠశాల మధ్యలో చదువు మానివేసే పరిస్థితులు ఏర్పడకుండా తల్లిదండ్రులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని, తల్లులు, పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు. తల్లి, శిశు మరణాలను నివారించేందుకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు, పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. కుటుంబ సమస్యలు, ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు, పురుషులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పలు అంశాలపై చర్చించి, తల్లీబిడ్డల ఆరోగ్యం, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, పిల్లల విద్య, అంగన్వాడీ సేవల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కే. కుమారి, వీఆర్వో పూర్ణమ్మ, ఏఎన్ఎంలు కె. రత్నకుమారి, పాప, అంగన్వాడీ సిబ్బంది సీహెచ్. దేవి, నరసమ్మ, ఉబ్బలింగం, సత్యదుర్గ, లోవలక్ష్మి, రమణమ్మ, అరుణకుమారి, ఆశా కార్యకర్తలు అక్కమ్మ, సోమాలమ్మ, సూర్యకాంతం, పార్వతి, వరలక్ష్మి, సరోజిని, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌశలం , ఎం ఎస్ ఎన్ లేబరేటర్స్ మేళాలో 25 మందికి ఉద్యోగాలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** కౌశలం కార్యక్రమం ద్వారా యువతలోని నైపుణ్యా లను గుర్తించి, తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువత కౌశలం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.

**కౌశలం అభ్యర్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు**

ప్రభుత్వం ఇంటి వద్ద పని కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రక్రియలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ హాల్లో ఎం ఎస్ ఎన్ లేబరేటర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు సుమారు 250 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 25 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులకు తొలుత కౌశలం సర్వే నిర్వహించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అర్హత సాధించిన వారికి స్థానిక స్వర్ణ గ్రామ/వార్డుల ద్వారా కౌశలం పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రెండు దశల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల నైపుణ్యాలు, అర్హతలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత సంస్థల్లో ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేస్తున్నారు. యువతకు నైపుణ్యాభి వృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం, వలస అవసరాన్ని తగ్గించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా ఉందన్నారు. కౌశలం ద్వారా అభ్యర్థుల నైపుణ్యాలను గుర్తించి, పరిశ్రమలు, సంస్థల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేస్తున్నారు. స్థానిక యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను చేరువ చేయడం జరుగుతోందనీ డి డి వో కె రత్న కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామ,వార్డు అధికారిణి కె. రత్న కుమారి, హెచ్ఆర్ ప్రతినిధి టీ. చక్రపాణి, స్వర్ణ గ్రామ,వార్డు జిల్లా కోఆర్డినేటర్ కె. నాగేశ్వరరావు, అడిషనల్ కోఆర్డినేటర్లు జె. బాలకృష్ణ, ఎమ్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ కప్ విజేత జట్టు జె. కె. స్వాగ్గర్స్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలలో భాగంగాస్థానిక ఎస్. పి. పోలీస్ గ్రౌండ్స లో గత పది రోజులు గా భారతీయ జనతా పార్టీ , రాజమహేంద్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ పర్యవేక్షణ లో నిర్వహిస్తున్న
మోడీ కప్ – ది సీనియర్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ శని వారం జరిగిన ఫైనల్ మ్యాచ్ తో ముగిసింది. ఈ ఫైనల్ మ్యాచ్ లో జె. కె. స్వాగ్గర్స్ జట్టు రాజమండ్రి ఎస్. పి. ఎలెవన్ జట్టు పై విజయం సాధించి మోడీ కప్ కైవసం చేసుకుంది. వివిధ రంగాల్లో ఉన్న క్రికెట్ క్రిడాకారుల తో నిర్వహించి న ఈ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానో త్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురగంటి సతీష్ , బీజేపీ సీనియర్ నాయకులు డా. కవికొండల శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ క్రిడాకారుల తో క్రికెట్ అందించాలని సంకల్పం తో ఈ మోడీ కప్ క్రికెట్ టోర్నమెంట్ 40 ఏళ్ల వయసులోనూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, అసమాన క్రీడా స్ఫూర్తిని చాటుకోవడం అభినందనీమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అందిస్తున్న 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజా సేవకు మద్దతుగా, "మోడీ కప్" క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న క్రిడాకారులందరికి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి, నాయకత్వ లక్షణాల పెంపునకు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మద్దిపాటి స్వర్ణ రజనీ , బండి సత్య ప్రసాద్ , మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ , లలిత్ జైన్, పెరుమాళ్ళ పవన్ కుమార్ ,డా. అనురాధ , పేరి చెర్ల సూర్య ప్రభావతి , కమలేస్ జైన్ తదితరులు పాల్గొన్నారు

## తపాలా శాఖ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

చింతూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకట రమణమూర్తి



**చింతూరు పెన్ పవర్, సెప్టెంబర్ 19:** తపాలా శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పొదుపు, బీమా, బ్యాంకింగ్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ మారోజు వెంకట రమణమూర్తి కోరారు. ఒడిశా రాష్ట్రం నుంచి బదిలీపై చింతూరుకు వచ్చి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో కనీస సదుపాయాలు లేని మారుమూల గ్రామాల్లో సైతం తపాలా శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అనేక సేవలను అందిస్తున్నామని తెలిపారు. దట్టమైన అడవులు, మారుమూల గిరిజన గ్రామాలతో కూడిన చింతూరు ఏజెన్సీలో తపాలా శాఖ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాజమండ్రి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కోట శేషారావు ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపును ప్రోత్సహించడంలో భాగంగా చిన్న మొత్తాల పొదుపు ఖాతాలను గ్రామస్థాయిలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తపాలా పొదుపు ఖాతాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని కోరారు. తపాలా సిబ్బంది గ్రామస్థాయిలో ప్రజలకు చేరువగా ఉంటూ సేవలు అందిస్తున్నారని చెప్పారు.

**పోలవరం పరిహారాన్ని భద్రంగా దాచుకోండి**

పోలవరం నిర్వాసితులకు అందుతున్న పరిహార నగదును తపాలా శాఖలో భద్రంగా పొదుపు చేసుకోవచ్చని వెంకట రమణమూర్తి సూచించారు. దేశవ్యాప్తంగా విస్తరించిన తపాలా శాఖ నెట్వర్క్ను ప్రజలు వినియోగించుకోవాలని, పెద్ద మొత్తాలను ఫిక్స్డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా వడ్డీ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. బీమా రంగంలోనూ తపాలా శాఖ సేవలు తపాలా జీవిత బీమా ప్రజల నమ్మకాన్ని పొందిందని ఆయన అన్నారు. సరళమైన తపాలా బీమా పథకాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని వివరించారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ ప్రాయోజిత పథకాల నగదు నేరుగా గ్రామీణ ప్రజల ఖాతాల్లో జమ అవుతుందని, ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలు కూడా ఖాతాల్లోకి నేరుగా జమ అవుతున్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజాప్రతినిధులు సైతం తపాలా శాఖ సేవలు, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని మరింతగా వినియోగించుకునేలా సహకరించాలని ఆయన కోరారు. అభినందనలు: చింతూరు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన వెంకట రమణమూర్తిని రాజమండ్రి అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎ. శ్రీనివాసరావు, రంపచోడవరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ అభినందించారు.

## వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలి

కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** వినాయక నిమజ్జనాలలో భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి వినాయక నిమజ్జన కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చవితి ఉత్సవాల ముగింపు పురస్కరించుకుని మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, లడ్డూ వేలం నిర్వహించారు. ఉత్సవమూర్తిని మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్నారుల కర్రసాము ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ. నిమజ్జన కార్యక్రమాలకు చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని, యువత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఊరేగింపు మార్గంలో విద్యుత్ లైన్లపై జాగ్రత్త వహించాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా క్రమపద్ధ తిలో ఒకేవైపు ఊరేగింపు కొనసాగాలన్నారు. డీజేలను పరిమితికి మించిన శబ్దంతో వినియోగించరాదన్నారు. గజ ఈతగాళ్లు, క్రేన్ల సహాయంతో మాత్రమే నిమజ్జనం చేయించాలని.. అనుమతుల్లేని ప్రదేశంలో నిమజ్జనం చేయరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు కె.ఎ.పి. మూర్తి, పి.వి.బి. రమణారావు, ఎం.వీరబాబు, కె.షరీన్, ఎస్.ఎన్.బి.శాస్త్రి, ఎ. శ్రీనివాస్, కె.వీర్రాజు, లోవరాజు, కృష్ణారావు, శ్రీగిరి, మణికంఠ, రవి లక్ష్మణ్, శివ నారాయణ, ఫణింద్ర, సాయికుమార్, రాజ్ కుమార్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఎం.వి.నారాయణ, సత్తిరాజు, కృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి




- ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం
- జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 19:** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని పెంపొందించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ తెలిపారు. రంపచోడవరం మండలం పెదగెదాడ గ్రామంలోని ఏకలవ్య నమూనా గురుకుల పాఠశాలలో ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీల్లో ఓజిలి, బి.ఎన్. కండ్రిగ, కొడవలూరు, దోర్నాల, బుట్టాయిగూడెం, వై.రామవరం, చింతూరు, మారేడుమిల్లి ప్రాంతాలకు చెందిన ఏకలవ్య నమూనా గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. రంపచోడవరం ఏకలవ్య నమూనా గురుకుల పాఠశాల ఆతిథ్య పాఠశాలగా వ్యవహరించింది. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జాయింట్ కలెక్టర్ అభినందించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు దేవేంద్రశర్మ, శంకర్ ప్రసాద్, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సారాయి కేసుల్లో నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:** పలు సారాయి కేసుల్లో నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు చేసి, సెంట్రల్ జైలుకు తరలించినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వై. శ్రీలత శనివారం తెలిపారు. కాకినాడ జోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వై. చైతన్య మురళి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం నార్త్, సౌత్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. రూరల్ మండలం పిడింగొయ్యి గ్రామానికి చెందిన వేముల మోహన్ బాలాజీ (అలియాస్ బాలాజీ) పై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడంతో అతని అరెస్టు చేసి కేంద్ర కారాగారానికి తరలించారు.
జిల్లాలో నాటుసారాయి తయారు చేసినా, రవాణా చేసినా, విక్రయించినా ఉపేక్షించిది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సారాయి తయారీ, విక్రయాల సమాచారం 14405 టోల్ ఫ్రీ నెంబరుకు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కిడ్నీ రోగి వైద్య ఖర్చులకు కుడుపూడి రూ.10 వేల ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలానికి చెందిన శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన ముల్లాల మణికంఠ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబుని కలిసి తన పరిస్థితిని వివరించారు. స్పందించిన కుడుపూడి సత్తిబాబు మణికంఠ వైద్య ఖర్చుల కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సామాజిక వర్గ ప్రజలకు అందు బాటులో ఉంటనన్నారు. వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన సత్తిబాబుకు మణికంఠ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## నన్నయ వర్సిటీలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో టీనేజ్ కౌమారదశలో వచ్చే క్యాన్సర్లపై విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి చంద్రకళ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. విశ్వనాథ్ పట్నాల ప్రధాన వక్తగా విచ్చేసి క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో భయంకరమైన సమస్య క్యాన్సర్ అని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి క్యాన్సర్ వస్తుందని అప్రమత్తంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ వ్యాధికి గురికాకుండా ఉండొచ్చని సూచించారు. ధూమపానం, మద్యపానాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి ఆహారం, శారీరక వ్యాయామం అవసరమని తెలియజేశారు. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. టీనేజ్ కౌమారదశలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం, అనుమాన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం పై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతికి దూరంగా ఉంటే పాశ్చాత్య వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని తెలియజేశారు. అనంతరం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ డాక్టర్ విశ్వనాథ్ ను సన్మానించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎన్. ఉదయ్ భాస్కర్, విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరిగిననిత్యావసర సరుకులధరలను తగ్గించాలి.

-రేషన్,షాపులో14రకాల సరుకులు అందించాలి. వి.ఆర్.పురం



**పెన్.పవర్.సెప్టెంబర్.19**నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతుండటంతో పేద,మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం పడు తోందని,పెరిగిన ధరలను వెంటనేతగ్గించి రేషన్ షాపుల ద్వారా14రకాలనిత్యా వసర సరుకులు అందించాలని, ఐద్వానాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం(ఐద్వా)ఆధ్వర్యంలో శనివారంరేఖపల్లి జంక్షన్,నుంచిర్యాలీ,మానవహారం నిర్వహించి,అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలుసిహెచ్.రమణి మాట్లాడుతూ నిత్యావసర సరుకులధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య కు టుంబాలు కనీసంఆహారం కూడా తీసుకోలేని పరిస్థితికి చేరుకున్నాయని,ఆవేదన వ్యక్తం చేశారు.గుడ్డు ధరరూ. 8కుచేరిందని,కందిపప్పు, చింతపండు,వంటనూనె,ఉల్లి పాయలు,కూరగాయల ధరలు పెరగడంతో మహిళలపై ఆర్థికభారంమరింత పెరిగిందన్నారు. పెరిగిన ధరలను నియంత్రించడం తోపాటురేషన్,షాపులద్వారా14రకాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు.పెరిగిన ధరలకారణంగా మహిళలు పౌష్టికాహారం తీసుకోలేక రక్తహీనతవంటి సమస్యలతో బాధపడుతున్నారని, ప్రభుత్వంవెంటనే ధరలనియంత్రణకు చర్యలు చేపట్టి పేదలకు అందు బాటులో నిత్యావసర సరుకులుఅందిం చాలని,కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కారంలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతి,మండలకార్యదర్శిరమాదేవి, దారమ్మ,పులిబద్రమ్మ,మాజీ సర్పంచ్,గౌర్రెశ్రీదేవి,అచ్చమ్మ, వీరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలం సారంపేట లో రాజ్యాంగ హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన సదస్సు...



**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 19;**ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల చారిత్రాత్మక హక్కులను, భూములను కాలరాసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగం కల్పించిన 1/70 ఎల్ టి ఆర్ పిచట్ట రక్షణ కోసం ప్రతి ఒక్క ఆదివాసీ చైతన్యవంతమై ఉద్యమించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా. శ్రీను పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా, అడ్డతీగల మండలం, గొండోలు పంచాయతీ పరిధిలోని సారంపేట గ్రామంలో నిర్వహించిన "ఆదివాసీ చట్టాలు – రాజ్యాంగ హక్కులు" అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో వందల ఎకరాల భూములను నాన్–ఆదివాసీలు చట్టాలను ఉల్లంఘించి, అక్రమ పద్ధతిలో హక్కు పత్రాలు పొంది ఉన్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చట్టవిరుద్ధంగా భూములు పొందిన నాన్–ఆదివాసీలపై మరియు వారికి సహకరించిన అధికారులపై తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూ ఆక్రమణలను అరికట్టేందుకు 1/70 చట్టం ప్రధాన రక్షణ కవచంలా నిలుస్తుందని, అయితే కొందరు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మరియు నాన్–ఆదివాసీల అక్రమ పద్ధతుల వల్ల ఏజెన్సీ భూములు ఆదివాసీల చేయి దాటిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 1/70 ఎల్ టి ఆర్ పి చట్టం మరియు పిసా చట్టాలను ఏజెన్సీలో నిక్కచ్చిగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. చట్టాలను తుంగలో తొక్కి, నాన్–ఆదివాసీ అక్రమార్కులకు కొమ్ముకాసే అధికారులకు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అర్హతే లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూముల హక్కుల సవరణ, కేటాయింపులపై స్థానిక పిసా గ్రామసభలదే తుది నిర్ణయమని, గ్రామసభల ఆమోదం లేకుండా జరిగే అక్రమ సర్వేలను, కుట్రలను ఆదివాసీ సమాజం సహించబోదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఆదివాసులు తమకు సంక్రమించిన రాజ్యాంగ హక్కులపై పూర్తి అవగాహన పెంచుకుని, అక్రమ చొరబాట్లను గ్రామసభల ద్వారా నిలదీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పీట ప్రసాద్, కోటం రాజన్న దొర, బల్లెం గంగాభవాని, కారు అరుణ కుమారిలతో పాటు సారంపేట గ్రామ పెద్దలు, ఆదివాసీ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంగవరంలో ఆపరేషన్ వజ్రప్రహార్





- 60 ఇళ్లలో 180 మందిపై పోలీసుల తనిఖీలు
- ఐదు ద్విచక్ర వాహనాలు, ఆటో స్వాధీనం.

**గంగవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్‌లో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా పోలవరం జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలోని గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ సూర్యమోహన్ ఆధ్వర్యంలో గంగవరం ఎస్సై ఎస్. వెంకయ్య తన సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 20 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని గంగవరం ప్రాంతం లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మొత్తం 60 ఇళ్లను తనిఖీ చేసి 180 మంది వివరాలను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల వివరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల ధ్రువపత్రాల పరిశీలన కోసం ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.తనిఖీల సందర్భంగా ఎలాంటి నిషేధిత మాదకద్రవ్యాలు లేదా ఇతర పదార్థాలు లభించలేదని పోలీసులు వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లాలో ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఏపీ ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఘనంగా గణనాథుని శోభాయాత్ర



**కోలాటాలు, నృత్యాలతో సందడిగా సాగిన ఊరేగింపు**

**పెద్దేరు వాగులో గణపతి నిమజ్జనం**

**గంగవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 19:** గంగవరం మండలం లక్కొండ గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శనివారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించి, పెద్దేరు వాగులో నిమజ్జనం చేశారు. భక్తులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి వీడ్కోలు పలికారు.లక్కొండలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి శనివారం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ ఊరేగింపు లక్కొండ నుంచి గంగవరం, అడ్డపల్లి, ఏటిపల్లి గ్రామాల మీదుగా ఉత్సాహంగా సాగింది. భక్తులు గణపతి నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు.శోభాయాత్రలో యువతీ యువకులు కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. గ్రామాల మీదుగా శోభాయాత్ర కొనసాగుతుండగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం పెద్దేరు వాగు వద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.గణపతి నవరాత్రుల సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాల్లో గ్రామస్తులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# మండల ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక



**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.19:**వి.ఆర్.పురంమండలంల ోని వాహనాలునడిపే వాహనాదారులకు ప్రతి ఒక్కరికీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఎన్ఓసి సర్టిఫికెట్లు కచ్చితంగా మీ వాహనంలో ఉంచుకోవాలని,లేనిపక్షంలో మీ వాహనాన్ని పోలీసు వారు అదుపులోతీసుకోవ డంజరుగుతుందని,ఆవాహనం ఎక్కడన్నాదొం గలించడం జరిగిందా పూర్తి వివరాలు తీసుకొని, దొంగతనం చేసిన వాహనం అయినట్లయితే కేసు నమోదు చేయడం జరుగుతుందని,వి.ఆర్.పురం ఎస్.ఐ.పేక్,సాధిక్ హెచ్చరించారు.

# మా స్కూల్ కి సరైన వసతులు కల్పించండి అధికారులకి విద్యార్థులు విన్నపం






**పెద్దాపురం రూరల్... పెన్ పవర్.. సెప్టెంబర్..19..**పెద్దాపురం మండలం రాయభూపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలను పరిష్కరించాలని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాయభూపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు, చుట్టుపక్కల గ్రామాలకు పదో తరగతి పబ్లిక్ పరీక్షల పరీక్షా కేంద్రంగా, స్కూల్ కాంప్లెక్స్‌గా కూడా కొనసాగుతోంది. అయితే ఇంత ప్రాధాన్యత కలిగిన పాఠశాలకు ఇప్పటివరకు పూర్తిస్థాయి ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు. పాఠశాల చుట్టూ ఉన్న పొలాలు, తుప్పల నుంచి తరచూ పాములు పాఠశాల మైదానంలోకి, కొన్ని సందర్భాల్లో తరగతి గదుల వైపు కూడా వస్తున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో భయాందోళన నెలకొంటోందని, విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల్లో కూడా ఆందోళన ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగా పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లపై కూడా ప్రభావం పడుతోందని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రస్తుతం పనిచేయకపోవడంతో



విద్యార్థులకు సురక్షితమైన తాగునీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం ప్రహరీ గోడ -- విద్యార్థుల ఆరోగ్యం కోసం సురక్షితమైన తాగునీరు" కల్పించాలని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ మన్యం చిన్న, సభ్యులు ఉండవల్లి సూర్యనారాయణ, గండి గోవిందు, కల్తూరి సుబ్బన్న,వీరబాబు, లచ్చన్న, బుల్లమ్మ, సూరబ్బులు, గోకిన బ్రహ్మం పాఠశాల విద్యా కమిటీ సభ్యులు ఢ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆసియా గేమ్స్‌లో నఖ్వీ చేతుల మీదుగా మెడల్స్: బీసీసీఐ ఏమందంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా గేమ్స్ 2026 ప్రారంభానికి ముందే భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య మళ్లీ తీవ్ర ఉద్రిక్తత స్టార్ట్ అయింది. ఆసియా కప్‌లో పీసీబీ ఛైర్మన్, ఏసీసీ అధ్యక్షుడైన మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు టీమిండియా నిరాకరించిన సంగతి తెలిసిందే. కానీ జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతలుగా నిలిస్తే, అతడి చేతుల మీదుగానే గోల్డ్ మెడల్స్ తీసుకోవాల్సి రావచ్చుననే వార్త ఇప్పుడు క్రీడా ప్రపంచంలో తీవ్ర సంచలనం రేపుతోంది.

**నో చెబితే యాక్షన్: ఓసీఏ రూల్స్‌తో ఇరకాటంలో భారత్**

ఈ అంశంపై ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ాజూా) నిబంధనలు బీసీసీఐని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయి. ఆర్టికల్ 66 ప్రకారం విక్టరీ సెరెమనీలో మెడల్స్ ప్రెసెంట్ చేసే అధికారం ఓసీఏ అధ్యక్షుడికి ఉంటుంది. ఒకవేళ ఆయన పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి, పీసీబీ చీఫ్ అయిన మొహ్సిన్ నఖ్వీకి ఆ బాధ్యత అప్పగిస్తే, భారత అథ్లెట్లు కచ్చితంగా అతడి చేతుల మీదుగానే మెడల్స్ స్వీకరించాల్సి ఉంటుంది. ాజూా నిబంధనల ప్రకారం రాజకీయ లేదా ఇతర కారణాలతో విజేతల వేదికపై మెడల్స్ తీసుకోవడానికి నిరాకరిస్తే దాన్ని ఆసియా గేమ్స్‌ను అవమానించినట్లుగా పరిగణించి, భారత జట్టుపై క్రమశిక్షణా చర్యలు (ణఱంఎఱజూశ్రీఱఅఝతీఎ ాచ్‌ఓఱశీఅ) తీసుకునే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

**ఆసియా కప్‌లో బీసీసీఐ బిగ్ షాక్:**

ఇటీవలే ముగిసిన మహిళల ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టు.. ఏసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. అంతకుముందు పురుషుల ఆసియా కప్‌లోనూ భారత జట్టు నఖ్వీ నుంచి మెడల్స్ అందుకోవడానికి సున్నితంగా నో చెప్పేసింది. పాకిస్థాన్ ప్రభుత్వంతో ఉన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతలతో బీసీసీఐ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు ఆసియా గేమ్స్ పోడియంపై మళ్లీ అదే వివాదం రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

**ముందు గెలవనివ్వండి.. అప్పుడు చూద్దాం: బీసీసీఐ**

ఈ వివాదంపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ప్రస్తుతం మా దృష్టంతా మ్యాచ్‌లు గెలవడంపైనే ఉంది. ముందుగా మా జట్లు ఫైనల్ చేరి పోడియం వరకు వెళ్లాలి.. ఆ క్షణంలో ఉన్న పరిస్థితులు, ప్రోటోకాల్స్‌ను బట్టి మేము తగిన నిర్ణయం తీసుకుంటాం.. ఇంకా జరగని విషయాల గురించి ముందే వ్యాఖ్యానించడం సరికాదు.. ప్లేయర్లు, బోర్డు కేవలం పసిడి పతకాలు సాధించడంపైనే ఫోకస్ పెట్టారని స్పష్టం చేశారు. డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగుతున్న భారత పురుషుల, మహిళల జట్లు గోల్డ్ మెడల్స్ సాధించడం ఖాయంగా కనిపిస్తుండటంతో, విక్టరీ ప్రెజెంటేషన్ సమయానికి ఈ స్పోర్ట్స్ డ్రామా ఏ మలుపు తిరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.

# వన్డేల్లో పంత్ ఆడటం ఇక కష్టమే.. భారత జట్టు సెలక్షన్‌పై మాజీ క్రికెటర్ వ్యాఖ్యలు వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ వైట్ బాల్ కెరీర్‌పై సెలెక్టర్లు ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చేశారని మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా బాంబు పేల్చాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ నుంచి పంత్‌ను తప్పించడం, అదే సమయంలో ఇరానీ కప్ కోసం రెస్ట్ ఆఫ్ ఇండియా (=ా×) కెప్టెన్‌గా ప్రకటించడం వెనుక ఉన్న అసలు నిజాలను జియోస్టార్ (జీఱశీ్ఖతీ) వేదికగా విశ్లేషించాడు.

**ఆడకుండానే గుడ్ బై చెప్పేశారు:**

రిషభ్ పంత్ కేసు చాలా విచిత్రమైనది.. టెస్ట్ క్రికెట్‌లో అతడు టీమిండియాకు అత్యంత కీలకమైన ఆటగాడు (వైస్ కెప్టెన్సీ పోయినప్పటికీ).. కానీ వన్డే క్రికెట్ విషయానికి వస్తే మాత్రం.. అసలు మ్యాచ్‌లు ఆడకుండానే సెలెక్టర్లు అతడికి గుడ్ బై చెప్పేశారని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో పంత్ సేవలను వాడుకోవాలని భావిస్తున్న సెలెక్షన్ కమిటీ, వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం అతడికి డోర్స్ క్లోజ్ చేసినట్లే కనిపిస్తోందన్నాడు. గడిచిన నాలుగేళ్లలో పంత్ ఆడింది కేవలం ఒకే ఒక్క వన్డే కాగా, 2024 టీ20 వరల్డ్ కప్ విజయం తర్వాత పొట్టి ఫార్మాట్ జట్టులోనూ అతడు స్థానం కోల్పోయాడు.

**వరల్డ్ కప్ 2027 ప్లాన్స్.. గిల్ కెప్టెన్:**

2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ప్రణాళికలు వేస్తోందని ఆకాష్ చోప్రా తెలిపాడు. విండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు జట్టులో కొనసాగుతున్నారు. శ్రేయస్ అయ్యర్ ఆసియా గేమ్స్ లో టీ20 జట్టుకి కెప్టెన్ గా ఉండటంతో కేఎల్ రాహుల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇక పంత్ లేకపోవడంతో ధ్రువ్ జురెల్ కీపింగ్ ఆప్షన్‌గా రేసులోకి వచ్చాడు.

**జైస్వాల్ జం గైక్వాడ్.. ఆకిబ్ నబీపై నజర్:**

భారత జట్టులో రిజర్వ్ ప్లేయర్ల కోసం తీవ్ర పోటీ నెలకొందని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

రేసులో ఓపెనర్లు: యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌ల మధ్య విండీస్ సిరీస్‌లో తీవ్ర పోటీ ఉంటుందని, వీరికి వచ్చిన అవకాశాలను మిస్ చేసుకోకూడదని చూస్తున్నారు.

ఆకిబ్ నబీ ఎంట్రీ: సుదీర్ఘకాలంగా బెంచ్‌కే పరిమితమైన పేస్ బౌలర్ ఆకిబ్ నబీకి ప్లేయింగ్ ఎలెవన్ లో అవకాశం వస్తే చూడాలని ఉంది.

భారత్, వెస్టిండీస్ మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో ప్రారంభం కానుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 30న గౌహతిలో రెండో వన్డే, అక్టోబర్ 3న న్యూ చండీగఢ్‌లో ఆఖరి వన్డే జరగనున్నాయి.

# రోహిత్‌తో రచ్చ.. లక్ష్మణ్‌తో వార్: అజిత్ అగార్కర్‌పై బీసీసీఐ వేటు!



**హైదరాబాద్ పెన్ పవర్:** 2027 వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత క్రికెట్‌లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను బాధ్యతల నుంచి తప్పించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. మూడేళ్లలో నాలుగు ఐసీసీ ఫైనల్స్ చేరి, మూడు ట్రోఫీలు అందించిన ఘనమైన రికార్డు అగార్కర్ ప్యానెల్‌కు ఉన్నప్పటికీ, బోర్డులోని పెద్దలతో తీవ్ర విభేదాలు రావడంతోనే అతడిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది.

**రోహిత్ తొలగింపుకు ప్లాన్.. అగార్కర్‌కు రివర్స్ షాక్:**

ఇంగ్లాండ్ తో సిరీస్ ముగిసిన వెంటనే రోహిత్ శర్మను వన్డేల నుంచి తప్పించాలని అజిత్ అగార్కర్ చూశాడు. 2027 వరల్డ్ కప్ లక్ష్యంగా యశస్వి జైస్వాల్‌ను వన్డేల్లో ఓపెనర్‌గా సిద్ధం చేయాలని, అందుకే రోహిత్‌కు రెస్ట్ ఇవ్వాలని భావించాడు.

ప్రజ్ఞాన్ ఓజాతో కబురు: రోహిత్ శర్మకు అత్యంత ఆప్తుడైన సౌత్ జోన్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజాతో ఈ విషయాన్ని రోహిత్‌కు చెప్పించారు.

పెద్దలకు కంప్లైంట్: 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని పట్టుదలతో ఉన్న రోహిత్ శర్మ, బీసీసీఐలోని ఒక పవర్‌ఫుల్ అడ్మినిస్ట్రేటర్‌ను కలిసి సెలెక్టర్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.

అగార్కర్‌కు చెప్పకుండానే ప్రకటన: అగార్కర్‌కు కనీసం సమాచారం ఇవ్వకుండానే బీసీసీఐ.. రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలను ఖండిస్తూ అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఇది తనను తీవ్రంగా అవమానించడమేనని అజిత్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**వీవీఎస్ లక్ష్మణ్‌తో అగార్కర్ డైరెక్ట్ వార్:**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌తో అజి అగార్కర్‌కు కూడా పొసగడం లేదని వార్తలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి.

ఆసియా గేమ్స్ వివాదం: ఆసియా గేమ్స్‌కు మెయిన్ టీమ్‌ను పంపాలా వద్దా అనే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. లక్ష్మణ్ అత్యుత్తమ జట్టును పంపాలని కోరగా, ఆసియా గేమ్స్‌కు ద్వితీయ శ్రేణి జట్టు సరిపోతుందని అగార్కర్ పేర్కొన్నాడు.

ఇండియా ఏ షెడ్యూలింగ్ పై రచ్చ: శ్రీనగర్‌లో జరిగే ఇరానీ కప్, పుదుచ్చేరిలో జరిగే ఇండియా-ఎ మ్యాచ్‌ల తేదీలు ఒకేసారి రావడంపై వీవీఎస్ లక్ష్మణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆటగాళ్ల గాయాల జాబితా మీడియాకు లీక్ కావడం కూడా ఇద్దరి మధ్య గొడవ మరింత పెరిగేలా చేసింది.

**రివ్యూ మీటింగ్‌కు డుమ్మా.. కథ ముగిసింది:**

ఇంగ్లాండ్ పర్యటన డిజాస్టర్ కావడంపై చర్చించేందుకు ముంబైలో జరిగిన అత్యంత కీలకమైన బీసీసీఐ రివ్యూ మీటింగ్‌కు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హాజరుకాకపోవడం తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో బోర్డు పెద్దలు అగార్కర్‌ను తప్పించి, కొత్త చీఫ్ సెలెక్టర్‌ను నియమించాలని ఫిక్స్ అయ్యారు. దిగ్గజ ప్లేయర్ల రిటైర్మెంట్ లేదా కొనసాగింపు బీసీసీఐ బోర్డు చేతుల్లోనే ఉంటుందని, సెలెక్టర్లకు ఆ అధికారం లేదనే విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# బయోపిక్స్ లో అనుష్క శెట్టికి అవకాశమే లేదా?









దక్షిణాది చిత్రసీమలో లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న నటి అనుష్క శెట్టి. నాయికా ప్రాధాన్యమున్న చిత్రాలకు చిరునామాగా బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాసిన ఘనత స్వీటీది. -అరుంధతి-, -బాహుబలి-, -భాగమతి లాంటి సినిమాలతో గంభీరమైన నటనను ప్రపంచానికి చాటిచెప్పిన అనుష్క కెరీర్‌లో పెద్ద లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ట్రెండ్‌గా మారిన బయోపిక్ చిత్రాల్లో ఇప్పటివరకు అనుష్కకు అవకాశం రాకపోవడం..కనీసం ఆమె పేరు పరిశీలనలోకి కూడా లేకపోవడం విచారకరం.

కొన్నేళ్లుగా భారతీయ చిత్ర పరిశ్రమలో బయోపిక్స్ హవా నడుస్తోంది. క్రీడాకారులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు , చారిత్రక నటీమణుల నిజ జీవిత కథలను వెండితెరపై ఆవిష్కరించేందుకు దర్శక, నిర్మాతలు పోటీ పడుతున్నారు. తోటి కథానాయికలు నిజ జీవిత పాత్రల్లో ఒదిగిపోతూ జాతీయ అవార్డులు, ప్రశంసలు అందుకుంటుంటే? అనుష్క లాంటి సీనియర్ పేరు ఏ బయోపిక్ రేసులో ఎక్కడా వినిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.గతంలో అనుష్క రుద్రమదేవి చిత్రంలో కాకతీయ వీరనారిగా నటించినా? అది చారిత్రక నేపథ్యం ఉన్న సినిమాటిక్ యాక్షన్ డ్రామాగా మాత్రమే నిలిచింది తప్ప స్వచ్ఛమైన బయోపిక్‌గా గుర్తింపు పొందలేదు. నిజమైన వ్యక్తిత్వాలు, కాలానికి తగిన మానవీయ కోణాలు, మానసిక సంఘర్షణలతో కూడిన బయోపిక్ పాత్రలు స్వీటీ ఖాతాలో పడలేదు. ఇండస్ట్రీలో ప్రాజెక్టుల ఎంపిక విషయంలో అనుష్కను లార్జర్ ద్యాన్ లైఫ్, ఫాంటసీ, రాయల్ పాత్రలకే పరిమితం చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోంది.ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనుష్క ఇటీవలి కాలంలో సినిమాల ఎంపికలో వేగం తగ్గించి సెలెక్టివ్‌గా వ్యవహరిస్తుంది. మరోవైపు దర్శకులు కూడా ఆమె స్టార్‌డమ్‌కు తగ్గ బయోపిక్ స్క్రిప్ట్‌లను రూపొందించడంలో విఫలమవుతున్నారు. అనుష్క గంభీరమైన రూపంతో పాటు -విక్ర మార్కుడు-, -వేదం- లాంటి చిత్రాల్లో చూపించిన వైవిధ్యమైన నటనను మర్చిపోయి కాస్ట్యూమ్ డ్రామాలకే ఆలోచించడం దర్శకుల దృష్టి లోపంగానే భావించాలి.నటిగా అనుష్క సామర్థ్యం ఎలాంటిందో? ప్రత్యేకంగా చెప్పాల్సిన లేదు. -సైజ్ జీరో- కోసం శరీరాన్ని మార్చుకున్న తీరు, -వేదం-లో సరోజగా చూపించిన భావోద్వేగాలు ఆమెలోని నటనా పటిమకు నిదర్శనాలు. నిజ జీవిత పాత్రను భుజాలపై మోసి దానికి ప్రాణప్రతిష్ఠ చేయగల అన్ని అర్హతలు, ఆత్మవిశ్వాసం ఆమెకు పుష్కలంగా ఉన్నాయి. అయినా? గొప్ప బయోపిక్‌లో నటించే అవకాశం అనుష్క తలుపు తట్టకపోవడం టాలీవుడ్‌లోనే కాక సౌత్ ఇండియాలోనే ఒక లోటుగా చెప్పొచ్చు.అనుష్క శెట్టి లాంటి దిగ్గజ నటి కెరీర్ పరిపూర్ణం కావాలంటే ఆమె ఖాతాలో క్లాసిక్ బయోపిక్ చేరడం అవసరం. ఇప్పటికైనా దర్శక, రచయితలు మూస ధోరణి పాత్రలకే పరిమితం కాకుండా అనుష్క నటనా పరిణతికి సరిపోయే బయోపిక్ కథలతో ముందుకు రావలసి ఉంది. లేడీ సూపర్‌స్టార్‌గా చరిత్ర సృష్టించిన అనుష్క శెట్టి గొప్ప నిజ జీవిత పాత్ర ద్వారా వెండితెరపై మళ్లీ విశ్వరూపం చూపించాలని అభిమానులు, సినీ ప్రేమికులు ఆశిస్తున్నారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965